# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం | 28 | మే | 2025 | పేజీలు: 7


## జిల్లాలో రైతులకు సరిపడా విత్తనాలు సిద్ధం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



2

## ప్రభుత్వ పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ

# అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం

### ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి






**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే27 ,( ప్రజాజ్యోతి ).** అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాదు నుంచి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు లతో కలిసి సి ఎం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అన్ని జిల్లాలలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించే అధికారులు, మిల్లర్లపై చర్యలకు ఉపేక్షించవద్దని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం 64.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఇందుకు 12,184 కోట్లు చెల్లించామని అన్నారు. ఇప్పటికే 90 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. ధాన్యం కొన్న 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నియంత్రించాలని సి ఎం అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు స్వయంగా విత్తన దుకాణాలను తనిఖీలు చేస్తూ నకిలీ విత్తనాలను నియంత్రించాలని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకం దారులపై పిడి చట్టం నమోదు చేయాలని తెలిపారు. పంటల సాగుకు తగినన్ని విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎక్కడ కూడా విత్తనాల ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఒక మండలం చొప్పున అమలుపరిచిన భూభారతి చట్టం విజయవంతం అయిందని, త్వరలోనే పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని అన్నారు. జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు భూభారతి మూడవ దశ గ్రామ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కలెక్టర్లది కీలక బాధ్యత అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తున్నామని, నిర్మాణ ధరలను నియంత్రించేందుకు మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసి నిర్మాణ సామాగ్రి, మ్యాన్ పవర్ ధరలను నియంత్రణలో ఉంచాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని తెలిపారు. నిర్మాణంలో అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగించి నిర్మాణ ఖర్చులను తగ్గించాలని సూచించారు. అన్ని జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు ఈనెల 29, 30వ తేదీలలో ఆయా జిల్లాలలో పర్యటించి సమీక్షలు నిర్వహించి 1వ తేదీ లోపు నివేదికలను

..మిగతా 2లో

## మోడీఫైడ్ సైలెన్సర్ల తొక్కింపు

డు...డు...డు....డు...డు...పట్...పట్...పట్...పట్...అంటూ శబ్దాలు చేసే సైలెన్సర్లకు ఇక చెక్

పట్టణంలో మోడీఫైడ్ సైలెన్స ర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ

రోడ్డు రూలర్‌తో తొక్కించబడిన 160 మాడిఫైడ్ సైలెన్సర్లు

చిన్నపిల్లలకు, పెద్ద మనుషులకు, హాస్పిటల్ పరిసరాలలో ఇబ్బందులు కలగకుండా చర్య లు

అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను వాహనాలకు బిగించకూడదని ప్రజలకు విజ్ఞప్తి

నిబంధనల అతిక్రమించిన వా రిపై ఇకనుండి కేసుల నమోదు

ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1989 తో కేసుల నమోదు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



2

## ప్రభుత్వ పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ

# అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

అందించాలన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సి ఎం ఆదేశించారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాలలో సరిపడినన్ని మందులు, తగినంత మంది వైద్యులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కలెక్టర్లంతా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాలో 1 లక్షా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అధికారులంతా కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే27 ,( ప్రజాజ్యోతి ).** భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రానున్న నాలుగు రోజులు ఉత్తర తెలంగాణా జిల్లాలలో ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు నదులు, వాగులు, వంకల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ తీగలు తెగినట్లయితే లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినపుడు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అత్యవసర అవసరాల కోసం జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 63056 46600 ను సంప్రదించాలని, రైతులు తమ పంటలను సురక్షితంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు అధికంగా కురిసే ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, పంచాయతీ, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.



## జిల్లాలో రైతులకు సరిపడా విత్తనాలు సిద్ధం

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** జిల్లాలో రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాలు అందు బాటులో సిద్ధంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం జిల్లాలో 316 విత్తన దుకాణాలలో 14, 26, 220 పత్తి విత్తన సంచులు వివిధ కంపెనీలకి చెందిన హైబ్రి డ్స్ అన్ని మండలాలలో అం దుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటన లో తెలిపారు. రైతులు మీ స మీప డీలర్ వద్ద విధిగా రసీదు పొంది విత్తనాలను కొనుగోలు చేయాలని అదేవిధంగా రసీ దు, విత్తన సంచి పంట కాలం పూర్తి అయ్యేవరకు తమ వద్ద భద్ర పరుచు కోవాలని అన్నా రు. ఈ సందర్భంగా సమస్త జి ల్లా రైతులు ఎలాంటి నకిలీ వి త్తనాల సమాచారం ఉన్న ఈ కింది జిల్లా టాస్కోర్స్ నంబ ర్స్ కి ఫోన్ చేసి తెలియజేయా లని ఆయన సూచించారు. చంద్రమౌళి సి ఐ టాస్క్ ఫోర్స్ 87126 59965,కె.శివకుమార్ అదిలాబాద్ 8977742854కు తెలియచేయాలని,రైతులు విత్తనాలు కోనుగోలు చేసేట ప్పుడు జాగ్రత్తలు పాటించాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి తెలిపా రు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 89వ వర్ధంతి

**వాంకిడి, మే 27( ప్రజా జ్యోతి )** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువుకు బ్యాక్ బోన్ ల నిలబడ్డ ఆయన సతీమణి రమాబాయి నేటి మహిళ లోకానికే ఆదర్శమని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సీనియర్ బౌద్ధ పాసకులు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జయరాం ఉప్రే లు అన్నారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 89వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువుల కొరకు తనను తాను కొవ్వతిలా కరిగిపోయి, తన సంతానాన్ని కూడా కోల్పోయిన పర్వాలేదు కానీ బాబాసాహెబ్ ఉన్నత చదువులు చదివి భారత దేశంలో ని లక్షలాది అణగారిన ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని ఆశయంతో జీవించిన ఉన్నత వ్యక్తి రమాబాయి అని వారు పేర్కొన్నారు. తన జాతి, తన దేశ ప్రజల కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తీర్చిదిద్దారని నేటి మహిళలు తమ కుటుంబంలో తమ వారి కోసం రమాబాయిను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యతలు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధమసభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ , అంబేద్కర్ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, నాయకులు ఉప్రే రోషన్, శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేంద్రప్రసాద్, రమేష్ శివాజీ,పాండుజాడే,జైపాల్, దుర్గం దీపక్ ,మారుతి,రమాబాయి మహిళా మండలి కార్యదర్శి జాడే కమలాబాయి, నాగ సే న్, యోగేందర్, నూతన్, దిలాజి,ధర్మ,లడ్డు, మహేందర్, భీమ్రావు, జాడి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

**వాంకిడి, మే 27( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో జవాహర్ లాల్ నెహ్రూ గారి వర్తంతి జరుపుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు. పండిత్‌జీ గా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత, పండితుడు, చరిత్రకారుడు కూడా. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడు అన్నారు.... ఈ కార్యక్రమం లో ఉప్రే సురేందర్, యుగంత్,దుర్గం దీపక్, రాశాద్,ఝాడే సునీల్, విజయ్, చునర్కర్ లడ్డు, సిధార్థ తదితరులు పాల్గొన్నారు.



## మోడీఫైడ్ సైలెన్సర్ల తొక్కింపు

**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలో యువ త తమ వాహనాలకు మోడిఫై డ్ సైలెన్సర్లను, అధిక శబ్దం వ చ్చే సైలెన్సర్లను బిగించి చిన్న పిల్లలకు వృద్ధులకు ఆసుపత్రి పరిసరాలలో ఇబ్బందులు కలి గించే తరుణంలో జిల్లా పోలీ సు యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆ దేశాల మేరకు నెల రోజులుగా పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. మంగళవారం పట్ట ణంలో దాదాపు 160 మోడీ ఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటి ని వాహనాల నుండి తొలగించి కంపెనీ నుండి కేటాయించబడి న సైలెన్సర్లను మాత్రమే బిగిం చి వాహనదారులకు విడిచి పె ట్టారు. ఇలా సేకరించిన 160 మోడిఫైడ్ సైలెన్సర్లను మంగళ వారం స్థానిక కలెక్టర్ చౌరస్తా నందు జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ సమక్షంలో రో డ్డు రోలర్ తో తొక్కించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ మాట్లాడుతూ యు వత ప్రజలకు ఇబ్బందులు కలి గించే విధంగా మోడిఫైడ్ సైలె న్సర్లను బిగించకూడదని సూ చించారు. ఇకనుండి మాడిఫై డ్ సైలెన్సర్లను బిగించిన, పటా కా సౌండ్స్ వచ్చేలా ఏర్పాటు చేసిన సైలెన్సర్లను వారి వాహ నాల నుండి తొలగించి వారిపై కేసుల నమోదు చేస్తామని హె చ్చరించారు. ఎన్విరాన్మెంట్ ప్రొ టెక్షన్ యాక్ట్ కింద వారిపై కేసు లు నమోదు చేయ బడతాయ ని తెలిపారు. స్థానిక మెకానిక్ లకు తెలియజేస్తూ ఎవరైనా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించ మని విజ్ఞప్తి చేస్తే బిగించకుండా ఉండాలని తెలియజేశారు. జి ల్లా పోలీస్ యంత్రాంగం మాడి ఫైడ్ సైలెన్సర్లపై కఠినంగా వ్యవ హరిస్తూ అధిక శబ్దాలను చేసే పటాకా శబ్దాలు వచ్చే సైలెన్స ర్లను తొలగించి వారిపై చర్యలు తీసుకోబడతాయనితెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ పట్టణంలో స్థానిక ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ప్రణ య్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి, పట్టణ సిఐ లు బి సునీ ల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, ప్రణయ్ కుమార్, ఎస్ఐ లు మహేందర్, దేవేందర్, ట్రా ఫిక్ సిబ్బంది రాజేష్, రామ కృ ష్ణ, రమేష్, ఫిరోజ్, విజయ్, స తీష్, రామకృష్ణ, వినోద్ తది తరులు పాల్గొన్నారు.



## పోడు భూముల్ని అడ్డుకున్న అటవీశాఖ

**గిరిజన, దళిత రైతులు అటవీ అధికారులతో వాగ్వివాదం తోపులాట**

**40 ఏళ్లుగా సాగు స్వాధీనం చేసుకుంటే ప్రాణాలర్పిస్తం**

**పోడు భూమి రైతుల హెచ్చరిక**

**స్థానిక ఎమ్మెల్యే జిల్లా అధికారులుచొరవ తీసుకోవాలని డిమాండ్**

ఖానాపూర్ మే 27 (ప్రజా జ్యోతి ) గత 40ఏళ్లుగా పోడు భూములను సాగు చేసుకుంటున్న నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని ఇటికాల గ్రామానికి చెందిన దళిత గిరిజన రైతులను అటవి శాఖ అధికారులు అడ్డగించడంతో ఇరువర్గాల్లో వాగ్వివాదం తోపులాట జరిగింది గత 1985 సంవత్సరంలో అప్పటి ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు స్వయంగా ఇటికాల సందర్శించిన సందర్భంగా అక్కడి గిరిజన దళిత 45 కుటుంబాలకు 70 నుండి 80 ఎకరాల పోడు భూమిని సాగు చేసుకోవాలని కేటాయించారు అప్పట్నుంచి సాగు చేసుకుంటున్న రైతులను సోమవారం అటవీశాఖ అధికారులు పెద్ద ఎత్తున మోహరించి ఇది అటవి శాఖకు సంబంధించిన భూమని చెట్లు నాట దానికి గుంతలు తవడంతో రైతుల అటవీ శాఖల మధ్య ఉద్రిక్తతకు దారి తీసి తోపులాడుకున్నారు గుంతల తవ్వే క్రమంలో మహిళా రైతు పోసాని అడ్డంగా పడుకొని నిరసన వ్యక్తం చేశారు దీంతో మిగతా 45 కుటుంబాలకు చెందిన రైతులు అటవీ శాఖ అధికారులను అడ్డుకొని భూమిని తమకు వదిలేయాలని లేకపోతే ప్రాణాలు అర్పిస్తామని హెచ్చరించారు దీంతో పెంబి అటవీశాఖ అధికారులు తాత్కాలికంగా వెను తిరగడంతో సమస్య సద్దుమణిగింది 40 ఏళ్ల కాలంలో లేని సమస్యను అటవీ శాఖ అధికారులు సృష్టించడంతో దళితులు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**ఎమ్మెల్యే జిల్లా అధికారులు చొరవ చూపాలి**

కడెం ప్రాజెక్టు కింద తమ భూములు తరచూ వరదల్లో కొట్టుకుపోవడంతో పోడు భూముల్లో పత్తి పంట వ్యవసాయం చేస్తున్నామని ఇప్పటివరకు ఎలాంటి సమస్యలేని మాకు అటవీశాఖ అధికారులు ముక్కు మడిగా భూమి తమదేనంటూ లాక్కోవడం అన్యాయమని ప్రాణాలైనా అర్పిస్తాం కానీ భూమిని వదిలే సమస్య లేదని రైతులు అన్నారు ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జిల్లా అధికారులు చొరవ తీసుకొని సమస్యను శాశ్వత పరిష్కారం దిశలో పట్టాలి ఇవ్వాలని కోరుతున్నారు



## హనుమాన్ మందిర విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహెూత్సవాన్ని విజయవంతం చేయండి

**ఖానాపూర్ ఎం ఎల్ ఎ వెడ్మ బొజ్జు పటేల్**

ఖానాపూర్ మే 27 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ నియోజక వర్గంలోని ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్ గ్రామంలో ఈనెల 29న జరిగే హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామంలో గల రైతు వేదిక భవనంలో కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రులను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. హనుమాన్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం, ఆంధ్ ఆదివాసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖాడే విష్ణు,వ్యవసాయ అధికారి గణేష్ రాథోడ్,ఆంధ్ ఆదివాసీ సంఘం జిల్లా కార్యదర్శి మారుతి, పుండలిక్ పటేల్, కేశవ్,గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే27 ,( ప్రజాజ్యోతి ). ఇండ్లు లేని నిరుపేదలందరికీ సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క స్పష్టం చేశారు. మంగళవారం ముధోల్ మండలం బ్రాహ్మణగావ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రి సీతక్కకు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, భవనంలోని గదులను పరిశీలించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యగా ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. అనంతరం దౌనెల్లి నుండి మహారాష్ట్ర సరిహద్దు వరకు, తానూర్ బిటి రోడ్డు, ఇతర అభివృద్ధి పనులకుగాను శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, దాదాపు రూ.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగడం సంతోషకరమన్నారు. ఇందులో భాగంగా రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ.1.90 కోట్లతో కుంటాల%–%దౌనెల్లి బీటీ రోడ్, రూ.5.90 కోట్లతో తానూర్%–%హుండా బీటీ రోడ్ రినివల్, రూ.10 కోట్లతో ముధోల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. బ్రాహ్మణగావ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొదటి విడతలో ఇండ్లు లేని నిరుపేదులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని, తదుపరి దశలవారీగా అందరికీ ఇండ్లు కల్పిస్తామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, ఎవరికైనా అనర్హులకు ఇండ్లు మంజూరైనట్టు అనుమానం ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో రూ.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించబడ్డాయని, అర్హులైన నిరుపేదలందరికీ విడతలవారీగా ఇండ్లు అందజేస్తామన్నారు. అనంతరం పలువురు ఇందిరమ్మ ఇండ్ల మహిళా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, శాసనసభ్యులు రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలి

**లోన్లు ఇవ్వని కారణంగానే అప్పుల ఊబిలోకి ఆదివాసీ పోడు రైతులు**

**బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేసిన ఆదివాసీలు**



ప్రజాజ్యోతి మే 27(చెన్నూరు) పట్టాలు కలిగి ఉన్న పోడు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలంటూ అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, వారి ఆదేశాలను భేఖాతరు చేస్తూ బ్యాంక్ అధికారులు క్రాఫ్ లోన్ ఇవ్వకపోవడంతోనే ఆదివాసీ పోడు రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల ఊభిలో మునుగుతున్నారని తెలంగాణా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం ఆవేదన వ్యక్తం చేశారు. పోడు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వకపోవడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం రోజున కోటపల్లి మండలం సిర్స గ్రామంలోని తెలంగాణా గ్రామీణ బ్యాంకు ఎదుట కమిటీ నాయకులు, ఆదివాసీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు బ్యాంక్ అధికారుల నుండి నిరాశే ఎదురవుతుందని, కోటపల్లి మండలంలోని సిర్స లో ని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు గత కొద్ది రోజులుగా ఆదివాసి రైతులను బ్యాంక్ చుట్టు తిప్పుకొని చివరికి పోడు రైతులకు ఎవ్వరికీ కూడా లోన్ ఇవ్వము అని తేల్చి చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సిర్స తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు నిరసన వ్యక్తం చేసి మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. పోడు పట్టాలు కలిగిన ఆదివాసి రైతులకు క్రాఫ్ లోన్ ఇవ్వాలని రెండు సంవత్సరాల కాలంగా తిరుగుతున్నప్పటికీ క్రాఫ్ లోన్ ఇవ్వకపోవడం ఆదివాసి రైతులను చాలా నష్టపరిచిందని, ఈ విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి మరియు ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్ మరియు జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ పిఓకి విన్నవించుకున్నామని, వారి ఆదేశానుసారం కొద్ది రోజులు మభ్య పెట్టి నేడు ఆదివాసీ పోడు రైతులకు రుణాలు ఇవ్వబోమని బ్యాంకు అధికారులు ప్రకటించడం దారుణమని, ఇప్పటికైనా ఆదివాసి పోడు రైతులందరికీ క్రాఫ్ లోన్ ఇవ్వాలని పున్నం డిమాండ్ చేశారు. లేనియెడల కలెక్టరేట్ ముట్టడిస్తామని పున్నం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మడే సుమలత, జిల్లా నాయకులు ఆత్రం శ్రావణ్, జిల్లా నాయకులు తలండి ముత్తయ్య, ఆత్రం చిన్నన్న, కొమరం లచ్చయ్య, కొమరం సమ్మయ్య, మడే సమ్మయ్య, కోర్తి సమ్మయ్య, కొడిపే రామక్క, ఆత్రం సంపత్, తలండి శ్రీను, మానేపల్లి బాపు మరియు వివిధ గ్రామాలలో వచ్చిన రైతులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ యువ నాయకులు ఇబ్రహీం షరీఫ్ ఆధ్వర్యంలో బోరు ఏర్పాటు

ప్రజాజ్యోతి మే 27(చెన్నూర్) చెన్నూరు పట్టణంలోని పాత బస్టాండ్ గొరిల్లా దగ్గర గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్య తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టణ ప్రజలకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చొరవతో తాగునీటి కష్టాలు తీరాయి చెన్నూర్ యువ నాయకులు ఇబ్రహీం షరీఫ్ ఆధ్వర్యంలో బోరు వెయ్యడం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా కానీ పనిని తన సొంత పని లాగా పెట్టుకొని స్వయంగా ఇబ్రహీం షరీఫ్ ఎమ్మెల్యే దగ్గరకీ వెళ్లి సమస్యను చెప్పడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వివేక్ ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజల కొరకు బోరు వేసి కష్టాలు తీర్చారాణి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇబ్రహీం షరీఫ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళంగానే ఇచ్చిన మాట ప్రకారం వెంటనే స్పందించి బోరు వేయించి నందుకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజులలో పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే వివేక్ కు కాలనీ వాసులు పట్టణ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీం షరీఫ్ జక్రియ భాయ్ సలీం ముంతు జైనుల్ తదితరులు పాల్గొన్నారు....

## మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ



వాంకిడి, మే 27( ప్రజాజ్యోతి) ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టరు కుమురం భీం ఆసిఫాబాద్ గారి ఆదేశానుసారం,వర్షాకాలం నేపథ్యంలో మూడు నెలల రేషన్ సరకులను లబ్ధిదారులకు అందించాలని తహసీల్దార్ వాంకిడి శ్రీ రియాజ్ అలీ, మంగళవారం రోజున జరిగిన రేషన్ డీలర్ల సమావేశంలో తెలిపినారు.ఇట్టి విషయంలో రేషన్ దుకాణాలు జూన్ 1 నుంచి 30 వరకు తెరిచి ఉండాలి అని, ప్రజలకు టామ్ టామ్ ద్వారా తెలియజేయాలని తెలిపినారు మరియు ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఇట్టి మూడు నెలల రేషన్ సరుకులను రేషన్ డీలర్ నుంచి తీసుకోగలరని తెలిపినారు.

# సీతక్క మీరైనా మా సమస్యలు పరిష్కరించండి

**పది సంవత్సరాల పాలనలో అభివృద్ధి జరగలేదు**

**అర్లీ బ్రిడ్జికి తక్షణమే నిధులు మంజూరు చేయండి**

**ముధోల్ లో గిరిజన బాలికల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయం డి**

**మంత్రి సీతక్క ముందు సమ స్యలు వినిపించిన ఎమ్మెల్యే ప వార్ రామారావ్ పటేల్**



**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** గత పది సంవత్సరాల బి. ఆ ర్ ఎస్ పాలనలో జిల్లాలో మం త్రి ఉన్న, ఇక్కడి పాలకులు అ ధి కారంలో ఉన్న అర్లీ బ్రిడ్జి ని ర్మాణం పూర్తి కాక రాకపోకలకు ప్రజలు ఎంతో ఇబ్బందులు ప డుతున్నారని, ఇక మీరైనా స మస్యను తీర్చాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మం త్రి సీతక్కను కోరారు. మంగళ వారం లోకేశ్వరం మండల కేం ద్రంలో ఇన్చార్జి మంత్రి సీతక్క కొమరం భీం విగ్రహ ఆవిష్కర ణ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆయన పలు సమ స్యలను ఆమె ముందుంచారు. అర్లీ వంతెన నిర్మాణం కోసం గ తంలో రాస్తారోకోలు, ధర్నాలు చేసిన అప్పటి ఎమ్మెల్యే, జిల్లా మంత్రి పట్టించుకోలేదని వాపో యారు. ఈ విషయంలో గత రెండు రోజుల క్రితమే ఆర్ అం డ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి ని ఫోన్ లో మాట్లాడ డం జరిగిందని, హమ్ లో నిధు లు ఇస్తానని మాట ఇచ్చారని, ఈ విషయంలో మీరు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా ముధోల్ నియోజ కవర్గంలో ఆదివాసి బిడ్డలు ఎ క్కువగా ఉన్నారని, వారి కోసం ముధోల్ మండల కేంద్రంలో గి రిజన బాలికల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాల్సిందిగా సూ చించారు. డిగ్రీ కళాశాల ఏర్పా టు అయితే ఇక్కడి ఆదివాసి బిడ్డలకు ఎంతో మేలు జరుగు తుందన్నారు. అదేవిధంగా ప్ర తి మండల కేంద్రంలో కోటి రూ పాయల నిధులతో ఆదివాసి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చే పట్టాల్సిందిగా సూచించారు. కమ్యూనిటీ హాల ల నిర్మాణం జరిగితే ఆదివాసీలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం గిరి వికాస్ పథ కం అమలు చేసి గిరిజన రైతు లకు బోరు బావులు వేయించి, మోటర్లు సైతం ఇచ్చిందని, అ దేవిధంగా ఆ పథకాన్ని అమ లు చేస్తే రైతులకు మేలు జరు గుతుందన్నారు. అటవీ భూ ముల్లో సాగు చేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని, ల్యాండ్ డెవలప్మెంట్ కోసం ని ధులు కేటాయించాలన్నారు. ఈ విషయంలో మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు.



## నిజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నం కొమరం భీమ్

**ముధోల్ ఎమ్మెల్యే పవార్ రా మారావు పటేల్**

**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** నిజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నం లా కొమరం భీమ్ నిలి చారని ముధోల్ ఎమ్మెల్యే పవా ర్ రామారావు పటేల్ అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని ముధోల్ అసెంబ్లీ నియోజక వర్గం లోకేశ్వర మండల కేంద్రం లో మంగళవారం జరిగిన కొ మరం భీమ్ విగ్రహా ఆవిష్కర ణ మహోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దనసరి అనసూయ సీ తక్క, స్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరి ల్లా పోరాటం చేసిన గొప్ప యో ధుడు కొమరం భీమ్ అన్నారు. అడవిని జీవనోపాధిగా చేసు కొన్న కొమరం భీమ్ నిజాం ల ను ఎదురించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశా డన్నారు. పశువుల కాపర్లపై వి ధించిన సుంకానికివ్యతిరేకంగా ఉద్య మించాడని, జల్ జంగ ల్ జమీన్(భూమి,అడవి,నీరు మాదే) అనే నినాదంతో ఉద్య మించి వీరమరణం పొందాడని కొనియాడారు. కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక అ ని అన్నారు. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చే శారన్నారు. ఆదివాసీల క్షేమం కోసం చివరి వరకు పోరాడని గొప్ప యోధుడని ప్రశంసించా రు.




## తాజా మాజి సర్పంచుల అక్రమ అరెస్ట్ శోచనీయం

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజ గంగన్న**

**ఖానాపూర్ మే 27 (ప్రజా జ్యోతి )** అధికార ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీఎం ముట్టడి తలపెట్టిన తాజా మాజీ సర్పంచుల కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పలు సర్పంచులను అక్రమంగా అరెస్టు చేయడం శోచనీయమని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి రాజా గంగన్న అన్నారు అర్ధరాత్రి 12 గంటలకు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బాధనకుర్తి తాజా మాజీ సర్పంచ్ పార్షిప్ శ్రీనివాస్ ముస్కాపూర్ సోమార్పేట్ తాజా మాజీ సర్పంచులు అడిదెల మహేందర్ కొడారి గోపాలను ఖానాపూర్ పోలీసులు ముందస్తు చర్యగా అరెస్టు చేశారు

## తీర్థయాత్రలకు వెళ్లి ప్రయాణికులకు రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు

**టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్**




**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభి స్తున్నట్లు ఐఆర్ సిటిసి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డిఎస్ జి పి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్రకి సంబందించిన వివరాలు య న వెల్లడించారు.

ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర- ఎస్ సి జడ్ బిజి 44):ఈ యాత్రలో (కాశీ) వారణాసి / అయోధ్య / నైమి శారణ్య / ప్రయాగరాజ్ / శృం గవర్పూర్ ప్రాంతాలు దర్శించ వచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొ కరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్, భువ నగిరి, జనగాం, కాజీపేట, వ రంగల్, మహబూబాద్, డోర్న కల్, ఖమ్మం, మధిర, విజయ వాడ, ఏలూరు రాజమండ్రి, సా మర్లకోట, తుని, దువ్వాడ, పెం దుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్,భువనేశ్వర్. మీదుగా. వెళ్తుంది.

ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర %-% ఎస్ సి జడ్ బిజి 43): ఉజ్జయిని(మహాకాళేశ్వర్ %-% ఓంకారేశ్వర్) %-% త్రయంబకే శ్వర్ – భీమశంకర్ %-% ఘృష్ణేశ్వ ర్). ఈ యాత్రలో మహాకాళే శ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబ కేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వ ర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూ ర్ ప్రాంతాలుసందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 5 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్, కామారెడ్డి, నిజా మాబాద్, ధర్మాబాద్, నాందేడ్, ముధ□డ్, పూర్ణ మీదుగా వె ళ్తుంది.

సౌకర్యాలు: రైలు, బస్సు, హెూ టల్, అన్ని భోజనాలు (ఉద యం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాట ర్ బాటిల్ మరియు టూర్ ఎ స్కాట్ సేవలతో సందర్శనా స్థ లాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దే వాలయాలకు ప్రయాణం పూర్తి గ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటా రు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సౌకర్యాలు సమ కూరుస్తారు. కోచ్ కి ఒక సెక్యూ రిటీ గార్డ్, అలాగే రైలులో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికె ట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712, 9281495845, 9281030749, 9281030750 లకు సంప్ర దించాలని మరిన్ని వివరణల www.irctctourism.com వెబ్సైట్ని సంప్రధించాలని తేలిపారు.



**పండిత్ జవహర్లాల్ నెహ్రూ**

## దేశానికి చేసిన సేవలు మరువ లేనివి

**తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**అదిలాబాదులో ఘనంగా నెహ్రూ వర్ధంతి**

**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య సమర యోధు డిగా, భారత మొట్టమొదటి ప్రధాన మంత్రిగా పండిట్ జవ హర్ లాల్ నెహ్రూ దేశానికి చే సిన సేవలు మరువలేనివని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బో రంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. స్వర్గీయ ప్రధాని నెహ్రూ వర్ధం తిని ఆదిలాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఘ నంగా జరుపుకున్నారు. దీనిని పురస్కరించుకుని ఏర్పాటు చే సిన వర్ధంతి కార్యక్రమంలో పా ల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి చాచా నెహ్రు చిత్ర ప టానికి పూల మాలలు వేసి ఘ నంగా నివాళులు అర్పించారు. అనంతరం నెహ్రూ దేశానికి చే సిన సేవలను కొనియాడుతూ నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడు తూ, "పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ఆధునిక భారతదేశ ని ర్మాత అని అన్నారు. ఆయన స్వాతంత్ర్య సమరంలో చూపి న నాయకత్వం, స్వాతంత్ర భారతదేశ వికాసంలో ఆయన ఆలోచనలు ఈ రోజుకీ స్ఫూర్తి దాయకమన్నారు. నెహ్రూ వి ద్య, విజ్ఞాన శాస్త్రం, పారిశ్రామి కీకరణలో చేసిన కృషిని కొని యాడారు. "ఐఐటీలు, ఐఐ ఎం ల వంటి సంస్థల స్థాపనకు ఆయన వేసిన పునాది దేశ వి ద్యా వ్యవస్థను పటిష్ఠం చేసిం ది," అని పేర్కొన్నారు. ఆయన రాజకీయ, సామాజిక సంస్కర ణల ద్వారా భారతదేశాన్ని ఐ క్యంగా, బలంగా నిలబెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, అట్ల గో వర్ధన్ రెడ్డి, నలి మేలా నవీన్ రెడ్డి, సమూలఖాన్, కొరటి ప్ర భాకర్, రహీమ్, ఫెరోజ్ ఖాన్, అఫ్సార్, అలీమ్ ఖాన్ అమ్మ త్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల కొలతల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** భూముల కొలతల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశా రు.జిల్లా కేంద్రం లోని టిటిడిసి లో మంగళవారం లైసెన్స్ సర్వే యర్ల శిక్షణ కార్యక్రమంలో జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఏడి స ర్వేలాండ్ రాజేందర్ తో కలసి పాల్గొని సర్వేయర్లకు మెటీరి యల్ పంపిణి చేశారు.ఈ నెల 26 నిన్నటి నుండి జులై 26 వ రకు సుమారు 50 రోజుల పా టు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసు కోవాలని కలెక్టర్ కోరారు. భూ ముల కొలతలలో సర్వేయర్ల పాత్ర చాలా ముఖ్యమని, భూ మి యొక్క సరిహద్దులను గు ర్తించడం, కొలతలను తీసుకోవ డం, భూమి యొక్క నమూనా లను తయారు చేయడం ద్వా రా సర్వేయర్లు భూమిని సరిగ్గా ఉపయోగించుకోవడానికి ప్లాన్ చేయడానికి సహాయపడతా రని అన్నారు. సర్వేయర్ లు వివిధ రకాల సర్వేలను నిర్వ హించి భూమి యొక్క స్థానం, కోణం, దూరాన్ని నిర్ణయించడా నికి సాంకేతిక పరికరాలను ఉ పయోగిస్తారన్నారు.సర్వేయర్ల పాత్రను వివరిస్తూ భూమి యొ క్క సరిహద్దులను గుర్తించడం తదితర వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర కీలకమని, భూములకు సంబంధించి శిక్ష ణలో అన్ని అంశాలపై అవగా హన కలిగి ఉండాలని ఆన్నా రు. ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు,మండ లాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కా రానికి నిర్వహించే సర్వే విష యం లో సర్వేయర్లదే ముఖ్య పాత్ర కనుక సర్వేయర్లు శిక్షణ కు హాజరై జాగ్రత్తగా అన్ని అం శాలను క్షుణ్ణంగా విని అర్థం చే సుకొని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు.ఈ శిక్షణకు 155 మంది హాజరయ్యారు. వీరికి సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు.శిక్షణ ఉదయం 9.30 నుండి మధ్యహ్నం 1.00 గంట వరకు టిటిడిసి లో థియరి, ఉంటుందని అనంతరం ఫీల్డ్ కి వెళ్ళవలసి ఉంటుందన్నారు. అలాగే ఉదయం 8.00 గంట లకు ఫీల్డ్ వర్క్ ఉంటుందని, రెండు బ్యాచ్ లుగా శిక్షణా ఇ వ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ ఇచ్చే నిర్వాహకులు అర్థ మయ్యేలా అవగాహన కల్పిం చాలని, శిక్షణకు హాజరైన సర్వే యర్లు ప్రతీ అంశం పై సందేహా లను నివృత్తి చేసుకోవాలనీ ఆన్నారు.ఈ కార్యక్రమానికి డిప్యూటి ఇన్స్పెక్టర్ ఉట్నూర్ రామేశ్వర్, సర్వేయర్ గోవింద్ రావ్, నిషార్ అహ్మద్, ఫ్యాకల్టీ తల్మీనోద్దీన్, లక్ష్మణ్, తదితరు లు పాల్గొన్నారు.





# నేర్చుకున్న అంశాలు తరగతి గదిలో అమలు చేయాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** నేర్చుకున్న అంశాలు తరగతి గదిలో అమలు చేయాలని జి ల్లా విద్యాశాఖ అధికారి శ్రీని వాస్ రెడ్డి అన్నారు.2 వ విడత జిల్లాస్థాయి 5 రోజుల ఉన్నత స్థాయి తెలుగు ఉపాధ్యాయు ల వృత్యంతర శిక్షణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిజర్వ్ పోలీ స్ లైన్ ఆదిలాబాద్ కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బోధ న ప్రమాణాల మెరుగుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అ మలు పరచాలని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని కోరారు. మన పాఠశాలలకు వచ్చే వి ద్యార్థులు పేద పిల్లలు కావున వారిని ఉన్నతులుగా తీర్చిదిద్ద డానికి కృషి చేయాలని తెలి పారు. మారుతున్న పరిస్థితుల కు అనుగుణంగా తమ బోధన ను మెరుగుపరచుకొని విద్యా ర్థులు అన్ని సామర్థ్యాలు సా ధించేటట్లుగా బోధించాలని సూచించారు.ఉపాధ్యాయులందరు అంకితభావంతో పనిచేసి పాఠశాలకు మంచి పేరు తేవా లని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్సు కో ఆర్డినేటర్ ప్రధానోపా ధ్యాయురాలు నీలాదేవి, సి సి రాజేశ్వర్ ,జిల్లాస్థాయి విషయ నిపుణులు చిలుక పొచ్చన్న, టి.చరణ్ దాస్,యం.భూమేష్, యుండి. ఖలీముద్దీన్ వివిధ మండలాల నుంచి వచ్చిన ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.




# తాజా మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

**లక్ష్మణ చాంద, మే 27 (ప్రజా జ్యోతి)** అధికార పార్టీకి వ్యతిరేకంగా గత పెండింగు బిల్లుల కోసం తాజా మాజీ సర్పంచులు హైదరాబాదులోని సీఎం ఇల్లు ముట్టడి తలపెట్టే కార్యక్రమం ఉన్నందున మండల సర్పంచులను ముందస్తుగా మంగళవారం రోజున లక్ష్మణ చాంద పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొరి పెల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పని చేసిన పెండింగ్ బిల్లులను అడిగితే మండలం లోని సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం శోచ నీయమని అన్నారు. వీరిలో సర్పంచులు సురకంటి ముత్యంరెడ్డి, భూమేష్, రాం రెడ్డి, వెంకట్ రెడ్డి, జీవన్ రెడ్డి ఉన్నారు.



# ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

**బోథ్, మే 27 (ప్రజా జ్యోతి)** బోథ్ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాల కోసం ఏప్రిల్ లో నిర్వహించినటువంటి పరీక్ష ఫలితాలను మంగళవారం ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఫలితాల్లో సీట్లు సాధించిన విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో జూన్ 7వ తేదీ లోపు టి.సి.బోనోఫైడ్, క్యాస్ట్ సర్టిఫికెట్ తీసుకవచ్చి అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తకు 10 సం.ల కఠిన కారాగర శిక్ష

### రూ 10 వేలు జరిమానా
### విధించి తీర్పు నిచ్చిన జిల్లా అసిస్టెంట్ సెషన్స్ జడ్జి సి ఎం రాజ్యలక్ష్మి
### కఠినమైన శిక్షలతో నేరాల అదుపు సాధ్యం
### కేసు నిరూపణలో ప్రతిభ కనబ రిచిన పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్

**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)**

అనుమానంతో భార్యను మాన సికంగా వేధించి హింసించి ఆ త్మహత్యకు కారణమైన భర్తకు 10 సంవత్సరముల కఠిన కా రాగార శిక్ష తో పాటు రూ 10 వేలు జరిమానా విధిస్తూ జిల్లా అసిస్టెంట్ సెషన్స్ జడ్జి సీఎం రాజ్యలక్ష్మి తీర్పు వెలు వరిం చారు. కఠినమైన శిక్షలతోనే నేరాలు అదుపులోకి వస్తాయని కేసు నిరూపణలలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధి కారులను ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎ స్ అభినందించారు.

**వివరాలు ఇలా ఉన్నాయి**

బేల మండలం సిర్సన్న గ్రామా నికి చెందిన నిందితుడు దండే పల్లి నరసయ్య కు భార్య దం డేపల్లి దేవత ఏ భూమిక కు 2003 సంవత్సరంలో వివా హం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు, వివాహం జరిగిన పది సంవత్సరముల వరకు వారి మధ్య ఎలాంటి గొడవలు లేకుండా కలిసిమెలిసి జీవించా రు. 2013 సం నుండి తన పెద్ద కుమారుడు తనకు జన్మించ లే దని అనుమానంతో తన భార్య ను మానసికంగా వేధించడం, హింసించడం చేయడం, ప్రతి రోజు మద్యం సేవించి ఇంటికి వచ్చి గొడవలు పడుతూ ఉం డేవాడని తెలిపారు. ఈ సంఘ టనల ద్వారా బాధితురాలు దండేపల్లి దేవత 18.10.2019 రోజున ఇంట్లో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కిరోసిన్ పోసుకొని ఒంటికి ని ప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటనపై బాధితురాలి తండ్రి గుమ్మడి పెద్ద దేవన్న బేల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా బేలా పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 87/2019 తో అండర్ సెక్షన్ 498- ఎ,306 ఐపిసికింద కేసు నమోదు చేసి దర్యాప్తు చే సి కోర్టు నందు చార్జిషీటు దాఖ లు చేయగా మంగళవారం కో ర్టు లైసన్ అధికారి ఉమెన్ ఏ ఎస్ ఐ ఏ వెంకటమ్మ, కోర్టు డ్యూటీ అధికారి ఎంఏ జమీర్ సహకారంతో 14 మంది సాక్షు లను కోర్టు లో ప్రవేశపెట్టగా షా హిన్ సుల్తానా పి పి సాక్షుల ను విచారించి నేరం రుజువు చే యగా అసిస్టెంట్ సెషన్స్ జడ్జి సీఎం రాజ్యలక్ష్మి ముద్దాయికి 10 సంవత్సరముల కఠిన కా రాగార శిక్ష తో పాటు పదివేల రూపాయల జరిమానా విధి స్తూ తీర్పు వెలువడించారని కోర్టు లైసెన్ అధికారి ఉమెన్ ఏఎస్ఐ ఏ వెంకటమ్మ తెలిపా రు. నేర నిరూపణలో ప్రతిభ క నబరిచిన జిల్లా పోలీసు యం త్రాంగాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# నకిలీ ఇన్సూరెన్స్ కంపెనీలతో జాగ్రత్తగా వ్యవహరించాలి

### ఐ ఆర్ డి ఏ ద్వారా గుర్తించ బడిన ఇన్సూరెన్స్ లలో ఇ న్సూరెన్స్ చేయడం శ్రేయస్కరం
### ఆదిలాబాద్ పట్టణంలో యూ నిక్ మరకంటైన్ ఇండియా ప్రై వేట్ లిమిటెడ్ ఇన్సూరెన్స్ కం పెనీ బాధితుల ఫిర్యాదు
### ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమో దు, విచారణ
### మోసపోయిన బాధితులు, ప్ర జలు ముందుకు వచ్చి జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్ర దించాలని విజ్ఞప్తి
### ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి) నకిలీ ఇన్సూరెన్స్ కంపెనీలతో ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని ఐఆర్డిఏ ద్వారా గుర్తించబడిన ఇన్సూరెన్స్ లలో ఇన్సూరెన్స్ చేయడం శ్రేయస్కరమని ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. అదిలాబా ద్ పట్టణంలో యూనిక్ మర కంటైన్ ఇండియా ప్రైవేట్ లి మిటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ బా ధితుల పిర్యాదు మేరకు ఆది లాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేష న్ లో రెండు కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. మోసపో యిన బాధితులు ప్రజలు ముం దుకు వచ్చి జిల్లా పోలీసు యం త్రాంగాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.ఆదిలాబాద్ పట్టణంలో పలు సంవత్సరం లు నుండి ప్రజల వద్ద ఇన్సూరె న్స్ పేరుతో డబ్బులను కట్టిం చుకున్న యూనిట్ మరికంటైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే ఇన్సూరెన్స్ కంపెనీ ప్రజ లు కట్టిన ఇన్సూరెన్స్ ను పూర్తి అయిన తర్వాత తిరిగి చెల్లించ డం లేదని ఫిర్యాదుతో ఆదిలా బాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులను నమోదు చేయడం జరిగిందని ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. బాధితులు అదిలా బాద్ పట్టణానికి చెందిన బాకే సరిత హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన వారు అరక అశోక్ దస్నాపూర్ కు చెందినవారు వీరు ఇరువురు దాదాపు 5 లక్ష ల వరకు ఇన్సూరెన్స్ చెల్లించి తిరిగి యూనిక్ మరికంటైన్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా డబ్బులు ఇవ్వకుండా ఎటువంటి సమాధానం ఇవ్వ కుండా ఉన్నారని ఫిర్యాదుతో ఆదిలాబాద్ రెండో పట్టణ పో లీస్ స్టేషన్ లో సంస్థకు ఏజెంట్ గా పనిచేసిన వ్యక్తి నిందితుడు సేవ సింగ్ రిటైర్డ్ టీచర్ సంజ య్ నగర్ కి చెందిన వ్యక్తి పై, అతని భార్యపై రెండు కేసులు నమోదు అయినట్లు తెలిపా రు. ఈ సంస్థ కు ఆదిలాబాద్ పట్టణం లో ఏజెంట్ గా పనిచే సి బాధితుల వద్ద నుండి డ బ్బులను సేకరించి ప్రస్తుతం ఎ లాంటి సమాధానం ఇవ్వకుం డా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా మోసం చేసిన కార ణంగా వీరిపై కేసులను నమో దు అయినట్లు తెలిపారు. ప్రజ లందరూ ఇన్సూరెన్స్ రెగ్యులే టరీ, డెవలప్మెంట్ అథారిటీ (ఐఆర్ డి ఎ) ద్వారా ఆమోదిం చబడిన ఇన్సూరెన్స్ లను మా త్రమే చేసే విధంగా చైతన్యాన్ని కలిగి ఉండాలని సూచించారు. పట్టణంలో మరెవరైనా ప్రజలు మోసపోయినట్లయితే వీరి ద్వారా డబ్బులు ఇవ్వనట్లయి తే జిల్లా పోలీస్ యంత్రాంగానే సంప్రదించవచ్చని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపా రు. ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్ పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు రెండు కేసులను నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.



## ఈ నెల 31న హాలో మాదిగ ఛలో వరంగల్

**పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ గారికి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరండి ...**

**జిల్లా పెళ్లి నవీన్ మాదిగ MRPS జిల్లా ప్రధాన కార్యదర్శి**

భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారికి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ జాతీయ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా పెళ్లి నవీన్ మాదిగ కోరారు నార్నూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శనిగారపు నారాయణ మాదిగ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు అదే రోజున వరంగల్ లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ అంతర్పల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## అదిలాబాద్ జిల్లాలో భారీ వర్షం

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి**

**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో భారీ వ ర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా తెలిపారు భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో అత్య వసర పరిస్థితుల్లో 1800425 1939కంట్రోల్ నెంబర్ కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని భారీ నుం డి అతి భారీ వర్షాల కురుస్తు న్నందున ఏ విధమైన ఆస్తి న ష్టం కలగకుండా అధికారులు హెడ్ క్వార్టర్ లోనే ఉండి పర్య వేక్షించాలని అన్నారు.వర్షాల కారణంగా ముంపునకు గుర య్యే అవకాశం ఉన్న ప్రాంతా ల్లో ప్రజలను అప్రమత్తం చే యాలని, తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాల వలన వరదలు, వంకలు ఉప్పొంగి పోతే రోడ్లు, వంతెనలు దాటేట ప్పుడు జాగ్రత్తలు పాటించా ల ని ఆన్నారు. నాలాలో పేరుకు పోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల ను తొలగించి డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసు కోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాత ఇళ్లు వర్షాలకు నాని కూలిపోయే అవకాశం ఉన్నందున అక్కడ నివసించే వారిని ఖాళీ చేయించాలని, . ఐరన్ విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల జరిగే ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని , రోడ్లపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను పూడ్చాలని మున్సిపల్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర శిక్షణ పొందిన వలంటీర్లను వినియోగించుకోవాలని, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని , అత్యవదర్ పరిస్థితుల్లో 18004251939 కంట్రోల్ నెంబర్ కు కాల్ చేయాలని ప్రజలను జిల్లా కలెక్టర్ కోరారు.

# విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**మండల పరిధిలో ఎలాంటి అ సాంఘిక కార్యకలాపాలు జర గకుండా పర్యవేక్షించాలి**

**రానున్న గ్రామపంచాయతీ ఎ న్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధ మై ఉండాలి**

**ప్రతి ఒక్క సిబ్బంది విధులను నీతి, నిజాయితీలతో నిర్వర్తిం చాలి**

**బ్లూ కోర్టు, డయల్ 100 సిబ్బం ది మండల పరిధిలోని ప్రతి ఒ క్క గ్రామాన్ని వివరానికి ఒకసా రి సందర్శించాలి**

**తలమడుగు పోలీస్ స్టేషన్ ను, లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ ఆకస్మి కంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**కోసాయి రైల్వే స్టేషన్ ను పరి శీలించిన జిల్లా ఎస్పీ**



**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధా నాన్ని ఫటిష్టంగా అమలు చే యాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ తెలిపారు. మండల పరిధిలో ఎలాంటి అ సాంఘిక కార్యకలాపాలు జరు గ కుండా పర్యవేక్షించాలని, రా నున్న గ్రామ పంచాయతీ ఎన్ని కలకు ప్రతీ ఒక్కరూ సంసిద్ధమై ఉండాలని, ప్రతీ ఒక్క సిబ్బంది విధులను నీతి నిజాయితీల తో నిర్వర్తించాలని అన్నారు. బ్లూ కోర్టు, డయల్ 100 సిబ్బం ది మండల పరిధిలోని ప్రతి ఒక్క గ్రామాన్ని వారానికి ఒక సారి సందర్శించాలని అన్నా రు. మంగళవారం ఎస్పీ తల మడుగు పోలీస్ స్టేషన్ ను, లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ ను ఆకస్మి కంగా సందర్శించి పరిశీలించా రు. అనంతరం కోసాయి రైల్వే స్టేషన్ ను సందర్శించి పరిశీలిం చారు. బక్రీద్ సందర్భంగా ఆది లాబాద్ జిల్లా వ్యాప్తంగా 8 చెక్ పోస్టులను నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా మంగళ వారం తలమడుగు మండలం లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ ఆకస్మికంగా పరిశీలించా రు. బక్రీద్ సందర్భంగా జిల్లాలో కి అక్రమంగా అనుమతులు లే కుండా ఎలాంటి పశువుల ర వాణా జరగకుండా వివిధ శాఖ ల సమన్వయంతో చెక్ పోస్ట్ ల ను 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించా లని సూచించారు. తదుపరి తలమడుగు పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ పోలీ స్ స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహనాలను పరిశీలించి ఎస్సై డి రాధిక కు పలు సూచనలు చేశారు. పోలీ స్ స్టేషన్ పరిశీలన తదుపరి కో సాయి రైల్వే స్టేషన్ కు వెళ్లి రై లు రాకపోకలపై, అక్రమ రవా ణా పై ఆరా తీసి సిబ్బందికి ప లు సూచనలు చేశారు. అదేవి ధంగా సిబ్బందితో మాట్లాడు తూ సిబ్బంది ప్రతిరోజూ నిర్వర్తి స్తున్న విధులను పరిశీలించా రు. ప్రతి ఒక్క సిబ్బందికి గ్రా మాలను కేటాయించి విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహిం చాలని, గ్రామాల లో జరుగు తున్న ప్రతి ఒక్క సమాచారం తెలుసుకునే విధంగా సమాచా ర వ్యవస్థను పెంపొందించు కోవాలని అన్నారు.గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలు జరగకుండా పర్యవేక్షిం చాలని, ప్రస్తుతం రానున్నది గ్రా మపంచాయతీ ఎన్నికలు గ్రా మాలను పోలీసుల పాత్ర కీల కంగా వ్యవహరించబడు తుం దని ప్రతి ఒక్కరు అప్రమత్తమై ఉంటూ విధులను నిర్వర్తించా లని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలో ఎలాంటి రౌడీలకు ఆస్కారం లేకుండా రౌడీ షీట్లను ప్రతి నెల సందర్శి స్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు రిసెప్షన్ల పాత్ర కీలకంగా వ్యవహరిస్తుం దని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల సక్రమంగా వ్య వహరిస్తూ బాధితులకు సత్వ ర న్యాయం చేసే విధంగా సి బ్బందిని కేటాయించి పరిష్క రించాలని సూచించారు. ప్రతి రోజు ప్రమాదాల నివారణకు సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు. ముఖ్యంగా మారు మూల గ్రామాలలో గంజాయి పండించడం వ్యాపారం, చేయ డం, సేవించడం, లాంటివి జర గకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేష న్ లో ఉన్న రికార్డులను పరిశీ లించి ఎప్పటికప్పుడు నవీకరి స్తూ ఎలాంటి పెండెన్సీ లేకుం డా ఉండాలని సూచించారు. రికార్డుల ను పూర్తిచేసే కోర్టు నందు చార్జిషీట్ దాఖలు చేసి బాధితులకు న్యాయం చేయ విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి రాధిక, ఏఎస్ఐ ఎన్ లక్ష్మణ్, తలమ డుగు పోలీస్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## రఘునాథ్ మహారాజ్ చేస్తున్న కృషి అభినందనీయం

**మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్**

**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రూరల్ మండలం పొన్నారి గ్రామంలో ఉన్న సంక ట మోచన హనుమాన్ ఆల యంలో మేఘరాజ్ శర్మ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన హను మాన్ హెూమ యజ్ఞ కార్యక్ర మంతో పాటు హనుమాన్ చాలీసాలో మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమందర్ పాల్గొ ని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భజన కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ భక్తులతో కలిసి భజన కార్యక్రమంలో ఉ త్సాహంగా పాల్గొన్నారు. కమిటీ సభ్యులు జోగు ప్రేమేం దర్ ని ఈ సందర్భంగా శాలు వాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జోగు ప్రేమెంద ర్ మాట్లాడుతూ రఘునాథ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న హనుమాన్ చాలీసా పారాయణం ప్రతి ఇంటింటా చేసుకునేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఆ ధ్యాత్మిక మార్గంలో శాంతి స్థా పనతో పాటు మానసిక ప్రశాం తత కొరబడుతుందని అన్నా రు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికం వైపు అడుగులు వేస్తూ సనా తన ధర్మం మరిన్ని తరాలకు అందేలా ప్రతి ఒక్కరు పాటు పాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేఘ రాజ్, ర ఘునాథ్, రాజు, అడపతిరుప తి, రాము, అఖిల్, శ్రీధర్, ప్రవీ ణ్, దత్తు, తదితరులు పాల్గొ న్నారు.





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే27 , ( ప్రజాజ్యోతి).** సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధాన్యపు సంచుల లోడింగ్, లారీల తరలింపు ప్రక్రియ సజావుగా జరుగుతుందో లేదో పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ, ప్రత్యేక సంబంధించిన వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాదాపుగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, ముందస్తు వర్షాల వల్ల వరి ధాన్యం అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు. వరి ధాన్యం కొలుగోలుపై రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని వారికి ధైర్యం చెప్పారు. అధికారులంతా నిరంతరం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల దరి చేరేందుకు కృషి చేయాలి

### అధికారులు ఖరీఫ్ సీజన్ ముందస్తు యాక్షన్ ప్లాన్ త యారు చేయాలి

### అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో మే 27, (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి సంక్షేమ పథ కాలను ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలని ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకం పేద ప్రజల దరికి చేరే విధంగా చర్య లు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము ల రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత మం త్రు లతో కలిసి వరి సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, వ్యవసాయం %డ% మాన్‌సూన్ సంసిద్ధత అంశాల పై నిర్వహి స్తున్న అత్యవసర వీడియో కా న్ఫరెన్స్ సమావేశం లో కలెక్టరే ట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలా దే వి, సంబంధిత అధికారులతో పాల్గొన్నారు.ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో కొన్ని పాయింట్స్ ఈసారి 15 రోజుల ముందుగానే వర్షాలు ప్రారంభ మయ్యాయి అందుకు అధికా రులు ముందస్తు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశిం చారు. అభివృద్ధి పనులు చె య్యడమే కాదు చేసింది ప్రజల కు తెలిసేలా అవగాహన కల్పిం చాలన్నారు. క్షేత్ర స్థాయిలో మంత్రులు, కలెక్టర్లు జిల్లా లో పర్యటించి నాలుగు పథ కాల పై పర్యవేక్షించాలని సూచిం చారు. రాబోయే రెండు నెలలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ నెల 29, 30 తేదీ లలో సంబంధిత జిల్లాల ఇన్చా ర్జి మంత్రులు క్షేత్రస్థాయిలో నా లుగు పథకాల పై పరిశీలిం చా లని కోరారు. భూ భారతి ద్వా రా రైతుల సమస్యలను పరి ష్కరిస్తున్నామని, ఇంకేమైన భూ సమస్యలు ఉంటే రెవె న్యూ సదస్సులో విన్న వించు కోవాలని అన్నారు.మండల కేంద్రాలలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లు పై లబ్దిదారు లకు అవగాహన కల్పించాలని, మోడల్ ఇందిరమ్మ ఇళ్లు పై ప్లెక్సీలు, టామ్ టామ్ వేయిం చాలని ఆదేశించారు.కొత్త సాంకేతికత పై అడ్వాన్స్ టె క్నాలజీ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. వచ్చే జూన్ 3 నుండి జూన్ 20 వర కు 3వ విడత రెవెన్యు సదస్సు లు నిర్వహించనున్నట్లు తెలి పారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం వల్ల రైతులు నకిలీ విత్తనాల పై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అ న్నారు.రైతులు ఎక్కువగా ఆయిల్ ఫాం పై ప్రత్యేక దృష్టి సారించి ప్రతీ నెలా లక్ష్యాలను పెట్టుకొని ఆయిల్ ఫాం పంట ను విస్తరింపజేయాలని అన్నా రు.

**రైతుకు భీమా సౌకర్యం:**

రైతులకు సీజన్ మొదటిలోనే రైతు భరోసా ఇచ్చేందుకు చర్య లు చేపడతామని,పత్తి, వరి విత్తనాలు నాణ్యమైనవి పం పిణీ చేసేలా చర్యలు తీసుకో వాలని, నకిలీ విత్తనాల పై అవసరమైతే పి డి యాక్ట్ అమలు చేయాలని ఆదేశిం చారు.విత్తనాలు స్టాక్ లేదన్న మాట ఎక్కడ రాకూడదని,అన్ని జిల్లాల్లో విత్తనాలు అం దుబాటులో ఉన్నాయని తెలిపారు.తదితర అంశాల పై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ లో ఆర్ డి ఓ వినోద్ కు మార్, జడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ రవిందర్, హౌసింగ్ పిడి, సివిల్ సప్లై, త దితర శాఖ లకు చెందిన అధి కారులు పాల్గొన్నారు.

---



## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి

### రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో

### ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి

**ఖానాపూర్ మే 27 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గం లో రైతులు తమ పంట పొలాలలో పండించే పంటలను శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటిస్తే మేలు చేకూరుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామంలోని రైతు వేదిక భవనంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులు రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయ సాగుపై దృష్టి సారించాలని అన్నారు.రసాయనాల వాడకం వల్ల భూకాలుష్యం పెరిగి,మానవ మనుగడకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.పురాతన కాలంలో పండించిన పంటలను మళ్ళీ సాగు చేయాలని సూచించారు.ఖానాపూర్ నియోజకవర్గంలో నకిలీ విత్తనాలు,ఎరువులు సరఫరా కాకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు.నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

---





## బావిలో పడ్డ లేగ దూడ కాపాడిన గ్రామస్థులు

**వాంకిడి, మే 27( ప్రజా జ్యోతి )** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామంలో మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తు ఓ లేగ దూడ బావిలో పడింది.ఈ గ్రామానికి చెందిన యువకులు గమనించి గ్రామపెద్దలకు సమాచారం అందించడంతో, బావి వద్దకు చేరుకున్న గ్రామ పెద్దలు అతి కష్టం మీద బావిలోంచి దూడను బయటకు తీశారు. దూడ ప్రాణాలు కాపాడిన వారికి యజమాని సుధాకర్ కృతజ్ఞతలు తెలిపాడు.అనంతరం గ్రామస్తులు, యువకులు మాట్లాడుతూ మన చుట్టుపక్కల జంతువులను మనం దయతో చూసుకోవాలని అన్నారు. వారికి కావల్సిన సహాయం చేయాలని,జంతువుల పట్ల దయను పెంపొందించడానికి, వారిని కాపాడేందుకు మనకు వీలైనంత సహకారం అందించాలని తెలిపారు. మూగ జంతువుల పట్ల దయతో వ్యవహరించడం మానవత్వం యొక్క ఒక భాగం, జంతువుల సంక్షేమానికి కృషి చేయడం ద్వారా, మన సమాజం మరింత మంచి కరుణాత్మకమైన సమాజంగా మారుతుందని పేర్కొన్నారు.